క్లుప్తంగా

బీఆర్‌ఎస్‌లో చేరిక

రామన్నపేట: మండలంలోని ఉత్తటూరు గ్రామానికి చెందిన పలువురు యువకులు శుక్రవారం నార్కట్‌పల్లిలో ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ పార్టీలో చేరిన వారికి తగిన గుర్తింపు, గౌరవం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో చిట్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ జడల ఆదిమల్లయ్య, సర్పంచ్ కోళ్ల స్వామి, రామకృష్ణ పాల్గొన్నారు.

వాటర్ క్యాన్ల పంపిణీ

ఆలేరురూరల్: ఆలేరు మున్సిపాలిటీలోని 1వ వార్డులో శుక్రవారం బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య ఇంటింటికీ వాటర్ క్యాన్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు సునీత, శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ ఎజాజ్, టౌన్, మండల యూత్ అధ్యక్షుడు జూకంటి సంపత్, కలకుంట్ల లోకేష్, ఉప్పలయ్య, నాయకులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

భువనగిరిటౌన్ : మున్సిపల్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు శుక్రవారం మున్సిపాలిటీ కార్యాలయం ఎదుట నిరసన దీక్ష చేపట్టారు. దీక్షలకు వివిధ పార్టీల నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో భట్టు రామచంద్రయ్య, బండారు రవివర్ధన్, నల్లమాస వెంకటేశ్, పాశం మహేష్‌కుమార్, మున్సిపల్ కార్మికులు బర్రె శ్రీధర్, సునిల్‌కుమార్, శ్రీను పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిని కాపాడాలని వినతి

చౌటుప్పల్ : మున్సిపాలిటీ పరిధిలోని తాళ్లసింగారం గ్రామంలో సర్వే నంబర్ 15లోని ప్రభుత్వ భూమిని అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని గ్రామస్తులు శుక్రవారం ఆర్డీఓ, తహసీల్దార్, మున్సిపల్ కార్యాలయాల్లో వినతిపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో సుర్వి నర్సింహాగౌడ్, బత్తుల స్వామి, బొంగు నగేష్, దొనకొండ కృష్ణ, ఊదరి నర్సింహ, బాతరాజు తరుణ్, శేఖర్ ఉన్నారు.

బోగస్ ఓట్లను గుర్తించాలి

చౌటుప్పల్ : బోగస్ ఓట్లను గుర్తించి ఆర్డీఓ దృష్టికి తీసుకెళ్లాలని బ్లాక్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనారెడ్డి, బోయ దేవేందర్‌లు అన్నారు. స్థానిక రాజీవ్‌స్మారక భవనంలో శుక్రవారం జరిగిన కార్యకర్తల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. సమావేశంలో బత్తుల శ్రీహరి, కడగంచి వెంకటేశం, జీంద్రు అంజిరెడ్డి, చీరిక అంజిరెడ్డి, మేకల దేవేందర్ రెడ్డి, పన్నాల రాజిరెడ్డి, దోర్నాల శ్రీనివాస్, ఏనుగు రవీందర్‌రెడ్డి, నాగరాజు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

రామన్నపేట : బీఆర్‌ఎస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మందడి ఉదయ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం లక్ష్మాపురం, కొత్తగూడెం గ్రామాల్లో జరిగిన బూత్‌స్థాయి కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రతిఓటరుకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉప్పు ప్రకాష్ గ్రామ శాఖల అధ్యక్షులు కోయగూరి వెంకన్న, బద్దం శ్రీనివాస్, ఉపసర్పంచ్‌లు బత్తిని మహేష్, గండికోట ఆంజనేయులు, లక్ష్మీజగన్మోహన్, కంభంపాటి శ్రీనివాస్, రామిని రమేష్, బత్తుల శంకరయ్య, పి.వీరస్వామి, సత్యనారాయణ, కొండల్‌రెడ్డి, వెంకయ్య పాల్గొన్నారు.

దళితబంధును డక్కలి కులస్తులకు వర్తింపజేయాలి

గుండాల: దళితబంధు పథకాన్ని డక్కలి కులస్తులకు వర్తింపజేయాలని ఆ కులస్తుల సంఘం నాయకులు కోరారు. ఈమేరకు శుక్రవారం వారు గుండాల మండలంలోని వెలమ్మజాల గ్రామంలో వస్తాకొండూర్, అనంతారం, గుండాల, సుద్దాల గ్రామాలకు చెందిన డక్కలి కులస్తులు సమావేశం నిర్వహించారు. అనంతరం కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఉప కులాల రాష్ట్ర అధ్యక్షుడు చింతల రాజాలింగం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానాల మంగేష్, రాష్ట్ర యూత్ అధ్యక్షుడు కర్నె మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలను సమర్థవంతంగా నిర్వహించాలి

బొమ్మలరామారం : మండలంలోని జలాల్‌పూర్ జెడ్పీ హైస్కూల్‌లో ఈనెల 20, 21తేదీల్లో జరిగే మండల స్థాయి క్రీడలను సమర్థవంతంగా నిర్వహించాలని ఎంపీపీ చిమ్ముల సుధీర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన మండల స్థాయి క్రీడ సమాఖ్య సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రమావేశంలో ఎంపీడీఓ సరిత, మండల ఇన్‌చార్జ్ పీఈటీ నర్సింహ, సిల్వేరు మహేష్, పీఈటీలు గడసంతల భాస్కర్, శ్రీనివాస్, ఉపేంద్ర, కవిత, శోభరాణి పాల్గొన్నారు.

నేడు మండల స్థాయి క్రీడలకు ఎంపిక

మోత్కూరు : మున్సిపాలిటీలోని జెడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో శనివారం మండల స్థాయి స్కూల్ గేమ్స్ ఎంపికల టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు మండల విద్యాధికారి వి.శ్రీధర్ తెలిపారు. శుక్రవారం స్థానికంగా నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఎంఈఓ మాట్లాడుతూ.. 14–17 సంవత్సరాల వయస్సు గల బాలబాలికలకు టోర్నమెంట్స్‌తో పాటు అథ్లెటిక్స్ ఎంపికలు నిర్వహిస్తున్నామని తెలిపారు. సమావేశంలో ఫిజికల్ డైరెక్టర్ ఏలె రాంరెడ్డి, పీఈటీలు యాదయ్య, ధనలక్ష్మి, రామాంజమ్మ ఉన్నారు.

అభివృద్ధిపథంలో మాసాయిపేట

- ఇతర పంచాయతీలకు ఆదర్శం
- నాలుగేళ్లలో పలు అభివృద్ధి పనులు
- 70 సీసీ కెమెరాల ఏర్పాటు
- సీసీ రోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రెయినేజీల నిర్మాణం



మాసాయిపేట గ్రామ పంచాయతీ పాలక వర్గ సభ్యులు

యాదగిరిగుట్ట రూరల్ : మండంలోని మాసాయిపేట ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తోంది. 2018లో వంటేరు సువర్ణ 365 ఓట్లతో గెలిచి సర్పంచ్‌గా బాధ్యతలు స్వీకరించారు. అప్పటి నుంచి గ్రామ రూపురేఖలు మారిపోయాయి. ప్రభుత్వ నిధులతో పాటు సొంత నిధులను వెచ్చించి గ్రామాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలబెట్టారు. గ్రామస్తులు, పాలకవర్గ సహకారంతో నూటికి నూరు శాతం మౌలిక వసతులు కల్పించి గ్రామాన్ని సుందరంగా తీర్చిదిద్దారు. రైతువేదిక, పల్లె ప్రకృతి వనం, పూలు, పండ్ల మొక్కలు నాటి ఆహ్లాదకర వాతావరణం కల్పించారు. చిన్నపిల్లల నుంచి వృద్ధుల వరకు వారికి వారికి ఏది అవసరమో గుర్తించి వాటిని సమకూరుస్తూ అందని మన్ననలు పొందుతున్నారు.

చేపట్టిన అభివృద్ధి పనులు ఇవీ..

- రూ.201.60 లక్షలతో 40 డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మించి లబ్ధిదారులకు అందజేత
- రూ.85 లక్షలతో సీసీ రోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రెయినేజీ పనులు
- జిల్లాలోనే అందంగా రూ.22 లక్షలతో రైతువేదిక
- రూ.12.60 లక్షలతో వైకుంఠధామం
- సొంత నిధులు రూ.10.75లక్షలతో 70 సీసీ కెమెరాలు ఏర్పాటు
- రూ.1,50000తో డంపింగ్ యార్డు నిర్మాణం, తడి, పొడి చెత్త వేరు చేయడం
- గ్రామస్తుల సౌకర్యార్థం రూ.80లక్షలతో ఫంక్షన్‌హాల్
- జెడ్పీ ఉన్నత పాఠశాలకు రూ.7 లక్షలతో ఫర్నిచర్ కొనుగోలు
- రూ.46 లక్షలతో పాఠశాల పునర్నిర్మాణం
- రూ.5 లక్షలతో యూత్ బిల్డింగ్
- రూ.9 లక్షలతో ఎస్సీ కమ్యూనిటీహాల్
- రూ.13 లక్షలతో బీసీ కమ్యూనిటీహాల్
- రూ.2 లక్షలతో పంచాయతీ భవనంలో ఫర్నిచర్


రైతు వేదికను తన కెమెరాలో బంధిస్తున్న అప్పటి కలెక్టర్ పమేలా సత్పతి (ఫైల్)


సీసీ కెమెరాలను ప్రారంభిస్తున్న ప్రభుత్వ విప్ గొంగిడి సునీత, సీపీ మహేష్ భగవత్ (ఫైల్)

యాదాద్రి దేవాలయానికి స్వర్ణ రథం అందజేత

యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయానికి సర్పంచ్ వంటేరు సువర్ణ సొంత సంస్థయిన శ్రీ లోగిల్లు డెవలపర్స్ నుంచి రూ. 35 లక్షలతో స్వర్ణ రథం చేయించి ఆలయ ఈఓకు అందజేశారు.


ఆలయ ఈఓకు స్వర్ణ రథాన్ని అందిస్తున్న శ్రీ లోగిల్లు సంస్థ డైరెక్టర్లు

- రూ. 5 లక్షలతో గ్రామంలో ముదిరాజ్ సంఘం భవన నిర్మాణం
- రూ. 2 లక్షలతో గ్రామంలో రజక సంఘం భవన నిర్మాణం
- రూ. 4 లక్షలతో పాల సంఘ భవన నిర్మాణం
- గ్రామంలోని మహిళలకు ఉచితంగా టైలరింగ్ శిక్షణ ఏర్పాటు
- ఎస్సీ కాలనీలో లక్ష రూపాయలతో వాటర్ ప్లాంట్ మిషన్ ఏర్పాటు
- ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రంలో రూ. 1,50,000 లతో ఆక్సీజన్ కాన్సంట్రేటర్ కొనుగోలు
- రామాలయంలో రూ.1,25,000 లతో రథం కొనుగోలు
- చిన్న మాసాయిపేటలో రూ. 2లక్షలతో కొండలమ్మ ఆలయ నిర్మాణం
- మసీదులో రూ. 40 వేలతో టయల్స్ ఏర్పాటు
- పాఠశాల విద్యార్థులకు రూ.60 వేలతో క్రీడా సామగ్రి పంపిణీ
- కరోనా సమయంలో రూ. 10 లక్షలతో నిత్యావసర సరుకుల పంపిణీ
- గ్రామంలో మృతుల కుటుంబాలకు రూ. 5,000, ఆడ పిల్లల వివాహాలకు రూ.5,000–10,000 వరకు పంపిణీ కార్యక్రమం
- రూ. 1 లక్షతో గ్రామంలో క్రీడా ప్రాంగణం ఏర్పాటు.

ప్రజాసేవే మా ధ్యేయం



గ్రామంలో అనేక అభివృద్ధి, సేవా కార్యక్రమాలను చేపడుతున్నాం. ప్రభుత్వం ఇచ్చిన నిధులతో పాటు సొంత నిధులు ఖర్చు చేసి గ్రామంలో అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించాం. గ్రామ ప్రజల ప్రోత్సాహంతో పల్లె ప్రగతి ద్వారా గ్రామాన్ని అత్యంత అందంగా సుందరీకరించుకున్నాం. ప్రభుత్వ విప్ గొంగిడి సునీత సహకారంతో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లతో పాటు, అనేక సంక్షేమ పథకాలను గ్రామస్తులకు అందజేశాం. రాష్ట్రంలోనే ఉత్తమ గ్రామంగా తీర్చితిద్దేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం.

– వంటేరు సువర్ణ, సర్పంచ్, మాసాయిపేట

పనులు మంజూరు చేసి పూర్తి చేయించా



మాసాయిపేట గ్రామం అభివృద్ధిలో పయనిస్తుంది. సర్పంచ్ వంటేరు సువర్ణ కృషితో పాటు, గ్రామస్తుల సహకారంతో ముందుకు దూసుకుపోతోంది. గ్రామాన్ని దత్తత తీసుకున్నప్పటి నుంచి పలు అభివృద్ధి పనులు మంజూరు చేయించి పూర్తి చేయించాం. నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు, మన ఊరు – మన బడి ద్వారా పాఠశాల పునర్నిర్మాణంతో పాటు పల్లె ప్రగతితో గ్రామ రూపురేఖలు పూర్తిగా మారిపోయాయి. అన్ని రంగాల్లో గ్రామం మందుకు వెళ్తుండడం చాలా సంతోషంగా ఉంది.

– గొంగిడి సునీత, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే

ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిన ఎమ్మెల్యే


ఆలేరు బస్టాండ్ సమీపంలో రోడ్డుపై నిరసన తెలుపుతున్న సీపీఎం నాయకులు

ఆలేరురూరల్: గత అసెంబ్లీ ఎన్నికల్లో ఆలేరుకు ఇచ్చిన హామీలను స్థానిక ఎమ్మెల్యే గొంగిడి సునీత తుంగలో తొక్కారని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు ఎంఏ ఎక్బాల్ ఆరోపించారు. శుక్రవారం సీపీఎం ఆధ్వర్యంలో ఆలేరు పట్టణ కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో నిరసన తెలిపి మాట్లాడారు. 2018 ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిపిస్తే ఈప్రాంత ప్రజలకు తాగు, సాగునీటి అవసరాల కోసం గంధమల్ల రిజర్వాయర్ నిర్మాణం చేపడతామని గొంగిడి సునీత హామీ ఇచ్చారని, కానీ ఐదు సంవత్సరాలు కావస్తున్నా తట్టెడు మట్టి కూడా తీయలేదని విమర్శించారు. కార్యక్రమంలో గణగాని మల్లేషం, పిక్క గణేష్, చెన్న రాజేష్, నవీన్, శంకరయ్య, అశోక్, అజయ్, బాలరాజు, లక్ష్మీనారాయణ, యాదగిరి, లక్ష్మయ్య, భాస్కర్, శ్రీను, అంజయ్య పాల్గొన్నారు.

ఆలేరును రెవెన్యూ డివిజన్ చేయాలి



తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న రెవెన్యూ డివిజన్ సాధన సమితి సభ్యులు

మోటకొండూర్: ఆలేరును రెవెన్యూ డివిజన్ చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం మోటకొండూర్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట రెవెన్యూ డివిజన్ సాధన సమితి సభ్యులు ధర్నా చేశారు. అనంతరం రెవెన్యూ అధికారులకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మొరిగాడి చంద్రశేఖర్, శ్రీశైలం, సముద్రాల సత్యం, రవి, కిష్టయ్య, నవీన్ తదితరులు ఉన్నారు.

గుండాల: ఆలేరును రెవెన్యూ డివిజన్ చేయాలని అఖిలపక్షాల ఆధ్వర్యంలో శుక్రవారం తహసీల్దార్ జాల కుమారికి వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ పరిపాలన సౌలభ్యానికి ఐదు మండలాలైన ఆలేరు, రాజాపేట, మోటకొండూర్, గుండాల, యాదగిరిగుట్ట మండలాలను కలుపుతూ ఆలేరును రెవెన్యూ డివిజన్ చేయాలని కోరారు. కార్యక్రమంలో బజ్జూరి నాగరాజు, వెంకటేష్, మల్లేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ సభలు నిర్వహించి లబ్ధిదారులను ఎంపిక చేయాలి

మోత్కూరు : ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల ఎంపిక గ్రామ సభలు నిర్వహించి ఎంపిక చేయాలని సీపీఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని దత్తప్పగూడెం గ్రామంలో సీపీఎం గ్రామ శాఖ సమావేశం మామిడి కృష్ణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, పానుగుల్ల రమేష్, పిట్టల చంద్రయ్య, మామిడి పద్మ, పైళ్ల రాంరెడ్డి పాల్గొన్నారు.

సేంద్రియ పద్ధతులు అనుసరించాలి

యాదగిరిగుట్ట రూరల్: రైతులు సేంద్రియ వ్యవసాయ పద్ధతులను అనుసరించాలని పీస్ సంస్థ డైరెక్టర్ నిమ్మయ్య అన్నారు. శుక్రవారం యాదగిరిగుట్ట మండలం వంగపల్లి గ్రామంలోని రైతువేదికలో డెక్కన్ డెవలప్‌మెంట్ సహకారంతో జీవ వైవిధ్య పాత పంటల పండుగ నిర్వహించారు. కార్యక్రమంలో ఏడీఏ పద్మావతి, ఎంపీటీసీ కొండ అరుణ, అజీవ సంస్థ అధ్యక్షుడు ఎల్లుబాయ్ పాల్గొన్నారు.

మట్టి సేకరణ

యాదగిరిగుట్ట రూరల్ : మండలంలోని సైదాపురం గ్రామంలో శుక్రవారం గంగాధర్ యూత్ ఆధ్వర్యంలో అమరవీరులను స్మరించుకుంటూ మేరా దేశ్, మేరా మట్టి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటికి తిరిగి మట్టిని సేకరించారు. కార్యక్రమంలో యూత్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు .

మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి

ఆలేరురూరల్: ఆలేరు మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు అహర్నిషలు కృషి చేస్తానని మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య అన్నారు. శుక్రవారం పట్టణ కేంద్రంలోని 12వ వార్డులో రూ.1.90 కోట్లతో చేపట్టనున్న స్ట్రామ్ వాటర్ డ్రైన్ నిర్మాణానికి స్థలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనుల్లో వేగం పెంచాలని, నాణ్యమైన మెటీరియల్ ఉపయోగించాలని సూచించారు. మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలన్నారు. ఆయన వెంట మార్కెట్ డైరెక్టర్ పత్తి వెంకటేష్, షాబుద్దీన్, భాస్కర్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

అగ్రకులాల చేతుల్లోనే అన్ని రాజకీయ పార్టీలు

వలిగొండ : అగ్రకులాల చేతుల్లోనే అన్ని రాజకీయ పార్టీలు ఉన్నాయని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కన్వీనర్ నల్ల నరేందర్ అన్నారు. మండలకేంద్రంలో శుక్రవారం ధర్మ సమాజ్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి అగ్రకుల పార్టీల దిష్టిబొమ్మ దహనం చేశారు. చేశారు.ఈ సందర్భంగా పార్టీ జిల్లా కన్వీనర్ నల్ల నరేందర్ మాట్లాడుతూ రాష్ట్రంలో 93శాతం బీసీ, ఎస్సీ, ఎస్టీలు ఉండగా, ఏడు శాతం కూడా లేని అగ్రకులాల వారు ఏడు పార్టీలకు నాయకత్వం వహిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రాకేష్, శ్రీకాంత్,పరుశురాం,కృష్ణ స్వామి, నర్సింగ్, శివ, నరేష్, నవీన్, గణేష్, ఉప్పలయ్య, ఉపేందర్, శివ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ విజయభేరి సభకు తరలిరావాలి


సమావేశంలో మాట్లాడుతున్న పంజాల రామాంజనేయులుగౌడ్

భువనగిరిటౌన్ : ఈ నెల 17న రంగారెడ్డి జిల్లా తుక్కుగూడలో నిర్వహించనున్న కాంగ్రెస్ విజయభేరి సభను విజయవంతం చేయాలని ఐఎన్‌టీయూసీ భువనగిరి పట్టణ అధ్యక్షుడు దండు నరేష్ పిలుపునిచ్చారు. శుక్రవారం భువనగిరి పట్టణంలో ఆటో కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాగిరెడ్డిపల్లి మాజీ సర్పంచ్ సుక్క స్వామి, కార్మికులు జహంగీర్, సుధాకర్, శ్రీను, రాజు, హమీద్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : ఈ నెల 17న నిర్వహించనున్న కాంగ్రెస్ విజయభేరి సభను జయప్రదం చేయాలని కాంగ్రెస్ భువనగిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ పంజాల రామాంజనేయులుగౌడ్ అన్నారు. శుక్రవారం పట్టణ కేంద్రంలోని బాలాజీ ఫంక్షన్ హాలులో ఆ పార్టీ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పాక మల్లేశ్‌యాదవ్, బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షుడు తడక వెంకటేశం, కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షుడు మర్రి నర్సింహారెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షుడు భారత లవకుమార్, గునిగంటి రమేశ్‌గౌడ్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ సామ మోహన్‌రెడ్డి, రఘుమారెడ్డి, బండారు ప్రకాశ్‌రెడ్డి, శంకరయ్య, లింగస్వామి, సతీష్‌చారి, శశికళ, వెంకటేశ్, జంగయ్య, ఉప్పలయ్య, కుక్క కుమార్, వెంకటేశ్, నవీన్ పాల్గొన్నారు.

వలిగొండ : ఈ నెల 17న కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న విజయభేరి సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని శివ సాయి ఫంక్షన్ హాలులో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వాకిటి అనంత రెడ్డి, తుమ్మల యుగంధర్ రెడ్డి,బడుగు సత్యనారాయణ,బద్దం సంజీవ రెడ్డి, గుండు దానయ్య,సామ రామ్ రెడ్డి, సతీష్, వెలిమినేటి సురేష్,సుక్క ముత్యాలు పాల్గొన్నారు.

బోనాలు, బతుకమ్మలతో నిరసన


యాదగిరిగుట్ట : బోనాలతో నిరసన ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్స్

ఆలేరురూరల్: అంగన్‌వాడీలను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం రూ.26 వేలకు పెంచాలని సీఐటీయూ జిల్లా నాయకుడు మొరిగాడి రమేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆలేరు పట్టణ కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు బతుకమ్మ ఆడుతూ నిరసన తెలిపారు. కార్యక్రమంలో మిట్టపల్లి శంరయ్య, అంగన్‌వాడీలు రమా, లక్ష్మి, బాలమణి, విజయ, మంజుల, ఉమా, సునీత, సరిత పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట పట్టణంలో అంగన్‌వాడీ ఉద్యోగులు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం బోనాలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం అంగన్‌వాడీలకు గ్రాట్యూటీ చెల్లించాలని డిమాండ్ చేశారు.

బొమ్మలరామారం: అంగన్‌వాడీలకు రూ.26 వేల కనీస వేతనం అమలుచేయాలని, పీఎఫ్, ఈఎస్‌ఐ సౌకర్యం కల్పించాలని సీపీఎం మండల కార్యదర్శి ర్యాకల శ్రీశైలం అన్నారు. శుక్రవారం బొమ్మలరామారంలో అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మెకు ఆయన సంఘీభావం తెలిపి మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు ప్రమీల, కర్ణ, మంజుల, తేజ, రోశమ్మ, లక్ష్మి, మంగ పాల్గొన్నారు.

రామన్నపేట : అంగన్‌వాడీ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని టీడీపీ రాష్ట్రకార్యదర్శి రాపోలు నర్సింహ, రైతుసంఘం నాయకులు తాళ్లపల్లి సత్తిరెడ్డి డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ ఉద్యోగులు చేపట్టిన సమ్మెకు శుక్రవారం ఆయన సంఘీభావం తెలిపారు. ఉద్యోగుల సమ్మెను ప్రభుత్వం చిన్నచూపు చూడడం తగదని అన్నారు. సంఘీభావం తెలిపిన వారిలో మండల అధ్యక్షుడు నీల యాదయ్య, నాయకులు పోచబోయిన నారసింహ, మల్లేశం, రాపోలు యాదగిరి, వెంకటేశం, జెల్ల వెంకటేశం, కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు సిరిగిరెడ్డి నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తుర్కపల్లి: అంగన్‌వాడీలపై ప్రభుత్వ అధికారుల వేధింపులు ఆపాలని అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బూరుగు స్వప్న అన్నారు. రూ.26 వేల కనీస వేతనం ఇవ్వాలని, సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం అంగన్‌వాడీలు తుర్కపల్లి మండల కేంద్రంలో అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో మానవహారం నిర్వహించారు. కార్యక్రమంలో జ్యోతి, సునీత, శ్యామాల, రజిని, స్వరూప, పద్మ, క్రాంతి, శాంతి, లావణ్య జ్ఞానేశ్వరీ, పరమేశ్వరి పాల్గొన్నారు.

బీబీనగర్ : తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మండల కేంద్రంలో అంగన్‌వాడీ కార్యకర్తలు చేపడుతున్న సమ్మె శుక్రవారం 5వ రోజుకు చేరుకుంది. ఈ సమ్మెలో భాగంగా వారు చప్పట్లతో నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో శ్రీనివాస్, షాయిదాబేగం, ధనలక్ష్మి, శోభారాణి, పద్మ, విశాల, లక్ష్మి, సుజాత, రేణుక, జయమ్మ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

డీజేలను నియంత్రించాలని వినతి

మోత్కూరు : గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో డీజేలను నియంత్రించాలని కోరుతూ బీజేపీ మున్సిపల్ శాఖ అధ్యక్షుడు బయ్యని రాజు శుక్రవారం డీసీపీ రాజేష్‌చంద్రకు వినతి పత్రం అందజేశారు. భక్తి భావంతో సన్నాయి, బ్యాండ్ చప్పుళ్లతో, భజనలతో ఒకే రోజు నిమజ్జనం జరిగే విధంగా మోత్కూరు పోలీసులను ఆదేశించాలని వినతి పత్రంలో కోరారు. నిమజ్జనం ఒకేరోజు జరిగే విధంగా ప్రోత్సహించాలని కోరారు.

డ్రెయినేజీ నిర్మాణ పనులు ప్రారంభం

భువనగిరిటౌన్ : పట్టణంలోని 11వ వార్డులో చేపట్టిన డ్రెయినేజీ నిర్మాణ పనులను శుక్రవారం మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ భట్టు నాగిరెడ్డి, కౌన్సిలర్ జిట్టా వేణుగోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మహా ధర్నా పోస్టర్ ఆవిష్కరణ

చౌటుప్పల్ : హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద ఈనెల 22న నిర్వహించే కల్లుగీత కార్మికుల మహాధర్నాను జయప్రదం చేయాలని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు కోరారు. శుక్రవారం పట్టణంలో మహాధర్నాకు సంబంధించిన పోస్టర్లను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో రాగీరు కృష్ణయ్య, మద్దెల రాజయ్య, అంజనేయులు, అంతటి అశోక్, బత్తుల లక్ష్మయ్య, శ్రీశైలం, మారగోని అశోక్, స్వామి, శంకరయ్య, రాములు, తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నిక

రామన్నపేట : మండలంలోని కుంకుడుపాముల కాంగ్రెస్ గ్రామ కమిటీని శుక్రవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నల్ల శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా కన్నెబోయిన లచ్చయ్య, గడ్డం రాములు, ప్రధానకార్యదర్శిగా చిల్లర గణేష్, కార్యదర్శులుగా కన్నెబోయిన నరేష్, నాతి స్వామిలు ఎన్నికయ్యారు. యూత్‌కాంగ్రెస్ అధ్యక్షుడిగా మిట్టగడుపుల యోగేష్‌ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు వెంకట్‌రెడ్డి, మందడి శ్రీనివాస్‌రెడ్డి, వనం చంద్రశేఖర్, పిట్ట వెంకట్‌రెడ్డి, శ్రవన్‌కుమార్ రెడ్డి, నాగం రోషిరెడ్డి, రాములు, కడారి లింగయ్య, కన్నెబోయిన సోమయ్య, నర్సయ్య పాల్గొన్నారు.

కాంగ్రెస్ పట్టణ మహిళా అధ్యక్షురాలిగా పద్మ

మోత్కూరు : కాంగ్రెస్ పార్టీ పట్టణ మహిళా అధ్యక్షురాలిగా అన్నెపు పద్మను నియమిస్తూ ఆ సంఘం జిల్లా అధ్యక్షురాలు నీలం పద్మ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం భువనగిరిలో జరిగిన సమావేశంలో అన్నెపు పద్మకు నియామక పత్రాలను ఆ సంఘం జిల్లా అధ్యక్షురాలు అందజేశారు. ఆమె వెంట మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు జయశ్రీ, ఎల్లమ్మ, సైదమ్మ ఉన్నారు.

గొర్రెల యూనిట్ల పంపిణీ

తుర్కపల్లి: మండలంలోని వాసాలమర్రి గ్రామంలో 5 యూనిట్లు, కొండాపూర్ గ్రామంలో 13 యూనిట్ల గొర్రెలను ఎంపీపీ భూక్య సుశీల శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లబ్ధిదారులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ పోగుల ఆంజనేయులు, వైద్యాధికారి శ్రీనివాస్‌రావు, పశు వైద్య సిబ్బంది రాఘవేందర్, శంషోద్దీన్, పెండెం ప్రవీణ్‌కుమార్, గొర్రెల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యుడిగా నరేశ్‌గౌడ్

తుర్కపల్లి: బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యుడిగా మండలంలోని దత్తాయపల్లి గ్రామానికి చెందిన పాల నరేశ్‌గౌడ్‌ను నియమిస్తూ జిల్లా అధ్యక్షుడు దుర్గపతి లక్ష్మీనారాయణ గౌడ్ శుక్రవారం ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా నరేశ్‌గౌడ్ మాట్లాడుతూ జిల్లాలో బీజేపీ బలోపేతానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు.

అఖిల భారత యాదవ మహా సభ సంఘం ప్రధాన కార్యదర్శిగా జంగ

మోత్కూరు : అఖిల భారత యాదవ మహా సభ సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శిగా మోత్కూరు మున్సిపల్ కేంద్రానికి చెందిన జంగ శ్రీను యాదవ్‌ను నియమిస్తూ ఆ సంఘం అధ్యక్షుడు సుక్కల సత్యం యాదవ్ శుక్రవారం నియామక పత్రాన్ని అందజేశారు. మున్సిపల్ కేంద్రంలో జరిగిన అఖిల భారత యాదవ మహా సభ సమావేశంలో సత్యం మాట్లాడుతూ యాదవుల హక్కుల కోసం ఐక్యంగా పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గుండెబోయిన అయోధ్య, జిల్లా విద్యావంతుల వేదిక అధ్యక్షులు కొత్తపల్లి ఆనంద్, జిల్లా యువజన విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ ముక్కెర్ల సతీష్, నాయకులు పురుగుల మల్లయ్య, వేణు, స్వామి, జంగ నర్సయ్య, వెంకన్న, జంగ నాగరాజు, యాదగిరి, మేడబోయిన నరేష్, అవిశెట్టి రాజాలు, సుధాకర్, కొమురయ్య, శ్రీను పాల్గొన్నారు.

జాలలో ఉచిత వైద్యశిబిరం

రాజాపేట: మండలంలోని జాల గ్రామంలో శుక్రవారం హైదరాబాద్‌కు చెందిన మెడిసిటీ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ గుంటి మధుసూదన్‌రెడ్డి, ఉప సర్పంచ్ గంధమల్ల నర్సింహులు, వైద్య బృందం లోకేష్, దివ్య, దినేష్, శోభ, వర్ష, బాబు గౌడ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరూ ఓటు నమోదు చేసుకోవాలి

రామన్నపేట : పద్దెనిమిదేళ్లు నిండిని ప్రతిఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలని ప్రభుత్వ డిగ్రీకళాశాల ప్రిన్సిపాల్ వి. శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శుక్రవారం కళాశాలలో ఆడిటోరియంలో సిస్టమేటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్ (స్వీప్)పై నిర్వహించిన అవగాహన సదస్సును ఆయన ప్రారంభించి మాట్లాడారు. రాజ్యాంగం కల్పించిన ఓటుహక్కును ప్రజలు సక్రమంగా వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రిన్సిపాల్ డాక్టర్ బెల్లి యాదయ్య, అకడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ యాదగిరి, అధ్యాపకులు ఇందిర, శ్రీకాంత్, రమాదేవి పాల్గొన్నారు.

పోషకాహార వారోత్సవాలు


మోత్కూరు : గర్భిణికి సీమంతం చేస్తున్న ఐసీడీఎస్ అధికారులు

మోత్కూరు : మున్సిపల్ పరిధిలోని కొండగడప, మండలంలోని పాలడుగు గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం పోషకాహార వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణులకు సామూహిక శ్రీమంతం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ మంగమ్మ, కౌన్సిలర్ ఎర్రవెల్లి మల్లమ్మ, హెల్త్ సూపర్‌వైజర్ వెంకన్న, అంగన్‌వాడీ టీచర్లు కొంపెల్లి లలిత, అలివేలుమంగ, రేణుక తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): అంగన్‌వాడీ కేంద్రాల సేవలు సద్వినియోగం చేసుకోవాలని ఐసీడీఎస్ మోత్కూరు ప్రాజెక్టు సీడీపీఓ జోత్స్న కోరారు. శుక్రవారం లింగరాజుపల్లి, పల్లెపహాడ్‌లో అంగన్‌వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామ సభలు నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ జ్యోతి, సరోజన, పద్మ పాల్గొన్నారు.

నగదు రహిత లావాదేవీలపై అవగాహన

గుండాల: ఆర్థిక అక్షరాస్యత, నగదు రహిత లావాదేవీలపై మండలంలోని సుద్దాల గ్రామంలో నల్లగొండ జిల్లా కేంద్రంలోని సహకార బ్యాంకు మోత్కూరు శాఖ ఆధ్వర్యంలో నాబార్డు వారి సౌజన్యంతో శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ లింగాల భిక్షం, డైరెక్టర్లు విద్యాసాగర్‌రెడ్డి, శ్రీనివాస్, అమరేందర్‌రెడ్డి, సీఈఓ నాగయ్య పాల్గొన్నారు.

సభను జయప్రదం చేయాలి

భూదాన్‌పోచంపల్లి: మండలంలోని పిలాయిపల్లిలో ఆదివారం నిర్వహించనున్న వీర తెలంగాణ వారోత్సవాల సభను జయప్రదం చేయాలని సీపీఎం మండల కార్యదర్శివర్గ సభ్యుడు ప్రసాదం విష్ణు కోరారు. శుక్రవారం పట్టణ కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో కోట రాంచంద్రారెడ్డి, మధు, బుగ్గ లక్ష్మయ్య, రాంరెడ్డి, యాదగిరి పాల్గొన్నారు.

ప్రజలే బీఆర్‌ఎస్‌కు బలం


కండువాలు కప్పుతున్న మహేందర్ రెడ్డి

యాదగిరిగుట్ట: బీఆర్‌ఎస్‌కు ప్రజలే బలం, బలగమని డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. యాదగిరిగుట్ట పట్టణంలో శుక్రవారం మున్సిపాలిటీకి చెందిన 6వ వార్డు వడ్డెర కులస్తులు, యువకులు, ఆలేరు మండలం గొలనుకొండ, గుండాల మండలం సుద్దాల, రామారం, బొమ్మలరామారం మండలం బండకాడపల్లికి చెందిన కాంగ్రెస్, బీజేపీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బీఆర్‌ఎస్‌లో చేరారు. ఆయా కార్యక్రమాల్లో గుట్ట పట్టణ అధ్యక్షుడు పెలిమెల్లి శ్రీధర్‌గౌడ్, గడ్డమీది రవీందర్‌గౌడ్, నర్సింహారెడ్డి, శివరాత్రి నరేష్, మహిళ నాయకురాలు క్లోం స్వాతి, గంగుల శ్రీనివాస్, సర్పంచ్ రామచంద్రయ్య, బాకీ శ్రీను, గుండాల మండల అధ్యక్షుడు ఎండీ ఖలీల్, ఎంపీపీ అమారావతి శోభన్‌బాబు, పాండరీ, సర్పంచ్ గూడ ఉపేంద్రచారి తదితరులు పాల్గొన్నారు.